01ATP04F_01ATP04F.qxd 04-08-2024 PM 11:22 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 05 ఆగష్టు 2024 పేజీలు : 04


# స్నేహితుల దినోత్సవం రోజు చిన్ననాటి స్నేహితురాలిని కలిసిన పరిటాల సునీత

- ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టిన ఎమ్మెల్యే సునీత
- చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న ఇద్దరు స్నేహితులు



స్నేహితురాలికి ఫ్రెండ్షిప్ బ్యాండ్ కడుతున్న పరిటాలసునీత



స్నేహితురాలితో పరిటాల సునీత

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో**

ఎంత ఎత్తుకు ఎదిగినా.. ఏ స్థాయిలో ఉన్నా స్నేహితులని మర్చిపోకూడదంటారు. కానీ కొందరి అలాటి అనుబంధాలను గుర్తు పెట్టుకుంటారు. రాజకీయాల్లో ఎన్నో ఉన్న శిఖరాలను చూసినా మాజీ మంత్రి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తన చిన్ననాటి స్నేహితురాలుని కలిసి.. తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. వెంకటాపురం గ్రామానికి చెందిన పరిటాల రవి చిన్న సోదరి శైలజ, కురుబ సుగుణమ్మ, పరిటాల సునీత చిన్ననాటి నుంచి స్నేహితులు, ఎట్న సంవత్సరాలు వారంతా కలిసే ఉన్నారు. వివాహాల అనంతపురం శైలజా హైదరాబాద్‌లో స్థిరపడగా సునీత, సుగుణమ్మ వెంకటాపురంలో ఉండేవారు. పరిటాల సునీత సునీత రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి కూడా వారి అనుబంధాన్ని కొనసాగించారు. గ్రామంలో వీరి ముగ్గురిని చూస్తే అక్కా చెల్లెళ్లు అనేంత ఆప్యాయంగా ఉండేవారు. ఇవాళ స్నేహితుల దినోత్సవం సందర్భంగా తన స్నేహితురాలు సుగుణమ్మను గుర్తు చేసుకొని ఆమెను కలిశారు. ఫ్రెండ్‌షిప్ బ్యాండ్ కట్టి తమ ఆనందాన్నిగుర్తు చేసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ చాలాసేపు గడిపారు.

# మోడీజీ రాహుల్‌పై కక్ష పూరిత ధోరణి విడనాడండి..!

- సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరా

**మడకశిర టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త**

ప్రధానమంత్రి మోడీజీ రాహుల్ గాంధీపై కక్షపూరితను వీడనాడండి అంటూ సిడబ్ల్యూసి అధ్యక్షులు రఘువీరారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన స్వగ్రామం నీలకంఠాపురం గ్రామంలో పత్రిక ప్రకటన ద్వారా సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా రాహుల్ గాంధీపై కక్షపూరితమైన ధోరణితో బిజెపి పాలక ప్రధాని మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంతకు మునుపు రాహుల్ గాంధీ అనే నిప్పును తాకి ఒళ్లంతా హూనమైందన్నారు. పర్యవసానంగా మొన్నటి ఎన్నికల్లో చవి చూసారన్నారు. గతంలో రాహుల్ గాంధీపై శిక్ష పడే విధంగా ప్రేరేపించడం, పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం, అతను ఉంటున్న ఇంటిని ఖాళీ చేయించడం వంటి చర్యలను గమనించిన ప్రజలు తమ తీర్పు ఏ విధంగా ఉంటుందో రుచి చూపించారని పేర్కొన్నారు. మరోమారు నిన్నటి రోజు రాహుల్ గాంధీపై పార్లమెంట్‌లో చక్రవ్యూహం, పద్మవ్యూహంను మిళితం చేసి రాక్షసత్వంతోప్రజలు, యువత, రైతులను ఎలా వంచిస్తున్న వైనంపై దేశంలోని ప్రతి ఒక్కరి 140 కోట్ల మంది భారతీయప్రజల నాలుకగా మారి హృదయానికి హత్తుకునే విధంగా హృదయ స్పందనగా మాట్లాడితే మీరు దాన్ని పాజిటివ్‌గా తీసుకొని పరిష్కరించాల్సింది పోయి మళ్లీ వ్యక్తిగతంగా ఈడి అధికారులతో దాడి చేపిస్తామన్న సంక్షేతాలతో బెదిరింపులకు పాల్ప డడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నిప్పు కాదు అగ్ని జ్వాల మాడి మసైపోతారు జాగ్రత్త ప్రజల బాగోగుల గురించి ఆలోచించి పాలన సాగించడంతోపాటు ప్రతిపక్ష నాయకుడిగా ప్రజల వాణిని వినిపించే ఏకైక నాయకుడు రాహుల్ అని తెలిపా రు. మరోసారి రాహుల్ గాంధీని మీరు తాకాలని చూస్తే ప్రజలు మిమ్మల్ని సహించరు, మీరు మితి మీరిన టువంటి పరిణామాన్ని ఎదుర్కోవాల్సి వ స్తుంది జాగ్రత్త అని అన్నారు. రాహుల్ గాంధీ ప్రజలకు ఎక్కడ ఇబ్బంది ఉంటే అక్కడికి పరిగెత్తు తున్నారని మణిపూర్‌కు రెండుసార్లు వెళ్లొచ్చారు వారితో మమేకమైనారని వారికో ధైర్యాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారన్నారు. మీకు కళ్లను తెఱిపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అదే విధంగా కేరళలో వాయనాడ్‌లో భయంకరమైన టువంటి పెను తుఫాను వచ్చి అక్కడ ప్రజలందరూ ఇబ్బందుల్లో ఉంటే రాహుల్ గాంధీ పోయినారని, కానీ ప్రధానమంత్రి పోలేదు ఏంటి..? రక్షణ మంత్రి పోలేదు ఏంటి..? అని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీని నియంత్రించేటువంటి ప్రయత్నం ఏదైతే ఉందో అది డైరెక్ట్‌గా ప్రజలకు వేస్తున్నటువంటి శిక్షగా భావిస్తారన్నారు. మొత్తం ప్రజలు అందరూ కూడా మిమ్మల్ని గమనిస్తున్నారు జాగ్రత్త అన్నారు.



# రైతుల కోసం ప్రత్యామ్నాయ ప్రణాళిక లేదు..విత్తనాలు లేవు..!

- జగన్ రైతు భరోసా కింద క్రమం తప్పకుండా రూ.35 వేల కోట్లు ఇచ్చారు
- చంద్రబాబు రైతుకు పెట్టుబడి సాయం రూ.20వేలు ఇస్తామన్న హామీ ప్రస్తావనేలేదు
- సీయం చంద్రబాబు ఎన్నికల హామీల అమలుపై నేడు నోరుమెదపడంలేదు
- విలేఖరుల సమావేశంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ధ్వజం



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త**

వర్షాభావంతో జిల్లా దారుణమైన పరిస్థితులు నెలకొన్నాయని ఖరీఫ్ పంట కాలం ముగింపు దశకు వచ్చినా ఇప్పటివరకు సాధారణ సాగు విస్తీర్ణంలో 35శాతం కూడా పంటలు సాగు కాలేదని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మట్లాడారు. వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ పక్క రాష్ట్రాల్లో కురిసిన వర్షాలకు ప్రాజెక్టులకు నీళ్లు వచ్చాయని జూలైలో 60శాతం తక్కువ వర్షపాతం నమోదు కాగా జిల్లాలో వేరుశెనగ, ఇతర పంటల సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిందన్నారు. హంద్రీనీవాకు సరైన సమయంలో నీళ్ల తీసుకురావడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంట్రాక్టర్ రోడ్డుకు అడ్డంగా కాలువను పూడ్చివేయగా అతనిపై చర్యలు తీసుకోలేదన్నారు. 45 సంవత్సరాల ఇండస్ట్రీ అని చెప్పుకునే సీయం చంద్రబాబు ఇప్పటి వరకు రైతుల కోసం ప్రత్యామ్నాయ ప్రణాళిక తయారు చేయడంగాని విత్తనాలు ఇవ్వడంగాని చేయడం లేదన్నారు. జగన్ ప్రభుత్వంలో రైతు భరోసా 35వేల కోట్ల రూపాయలను రైతులకు అందించగా ఏడాదికి 20వేల రూపాయల సాయం చేస్తామని ఎన్నికల ముందు చెప్పిన చంద్రబాబు ఇప్పుడు పంట కాలం ముగుస్తున్నా దాని గురించి మాట్లాడటం లేదన్నారు. గత ఖరీఫ్‌లో కరువు మండలాలుగా గుర్తించిన మండలాలకు ఇన్‌పుట్ సబ్సిడీ ప్రస్తావనే లేదన్నారు. జగన్ ప్రభుత్వంలో ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా ప్రభుత్వమే కట్టిందని చంద్రబాబు ప్రభుత్వంలో ఇన్సూరెన్స్‌పై క్లారిటీనే లేదన్నారు. నేటికీ ఈ-క్రాప్ నమోదు కూడా లేదని, ఇన్సూరెన్స్ ప్రీమియం కూడా కట్టలేదన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇన్ని నెలలకు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఇదివరకు ఎవరూ ఏ ప్రభుత్వమూ పెట్టలేదన్నారు. ఖజానాలో కేవలం 100 కోట్ల రూపాయలు ఉన్న సమయంలో జగన్ పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టి మ్యానిఫెస్టోలోని అన్ని అంశాలను అమలుచేసి చూపారన్నారు. తల్లికి వందనం, 18 సంవత్సరాల దాటిన ఆడవారికి నెలకు 1,500 సాయం, ఫీజు రీయంబర్స్‌మెంట్, ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలెండర్లు వాటి ఊసే లేదని కనీసం విద్యార్థులకు యూనిఫామ్స్ కూడా ఇవ్వలేదన్నారు. అధికారంలోకి వచ్చిన నాటినుండి దాడులు దౌర్జన్యాలు, మధ్యాన్న భోజన కార్మికులు, ఉపాధిహామీ ఫీల్డు అసిసెంట్లను బలవంతంగా తొలగించడానికే చంద్రబాబు ప్రభుత్వం పరిమితమైందని ఎద్దేవా చేశారు. హామీలు ఇచ్చేముందు ఆలోచించకుండా ఇప్పుడు ప్రజలు ఆలోచించాలని చంద్రబాబు మాట్లాడుతున్నారని ఇది ప్రజలను మోసం చేయడమేనన్నారు. కనీసం స్వతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15 రోజైనా మ్యానిఫెస్టో అమలుపై సీయం ప్రకటన చేయాలన్నారు. ఉరవకొండ ప్రాంతంలో తాగునీటి సమస్య పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలను వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్నామని రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్.తిప్పయ్య, ఏ.సి.ఎర్రిస్వామి, మూలగిరిపల్లి ఓబన్న, సి.పి.వీరన్న, యం.బసవరాజు, కె.గోవిందు, సోమశేఖర్‌రెడ్డి, బి.ఆసిఫ్, మీరంబాషా, ఆంజనేయ ప్రసాద్, హనుమప్ప, ప్రకాష్, హనుమంతు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అనంత రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ పిసిసి అధ్యక్షులు డా.శైలజానాథ్



మాట్లాడుతున్న మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు డా.సాకే శైలజానాథ్

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త ప్రతినిధి**

దేశ వ్యాప్తంగా అనంత ఖ్యాతిని పేరు తెచ్చిన రైతు నేడు దయనీయ స్థితిలో ఉన్నాడని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి సాకే శైలజానాథ్ డిమాండ్ చేశ్శారు. అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్ష భావ పరిస్థితులు వల్ల ఇప్పటి వరకు వేసిన పంటలు ఎండిపోయే పరిస్థి నెలకొం దన్నారు. జిల్లా ప్రధాన పంట వేరుశనగ పంట అయితే జిల్లా వ్యాప్తంగా కేవలం 10వేల ఎకరాల్లో మాత్రమే వేసినట్టు కనబడుతోం దన్నారు. అది కూడా వర్షం లేక భూమిలో ఉన్న మొలకెత్తే పరిస్థితి నెలకొందన్నారు. గత సంవత్సరం కంటే ఈ సారి చాలా వర్షం లేక దుర్భర పరిస్థితి నెలకొంద న్నారు. పై భాగాల్లో విపరీతమైన వర్షాల కారణంగా హంద్రీనీవా అడ్డంకులను దాటుకొని రాయలసీమకు నీరు ఇస్తామని ప్రభుత్వం చెబుతోందని, మీనమేషాలు లెక్క పెట్టకుండా అన్ని చెరువులని నీటితో నింపి రైతాంగాన్ని కాపాడాలని అధికారులను, ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఒక రైతుగా నాకు బాధ తెలుసని పొలమున్న పంట పెట్టి పండించుకోలేని పరిస్థితి గత నాలుగు గైదు సంవత్సరాలుగా ఒక గింజ పండించలేని పరిస్థితి ఉంద న్నారు. ఆగిపోయిన పనులను మొదలు పెడితే నీళ్ల వస్తాయని అధికా రులు ప్రజా ప్రతినిధులు కూర్చోని రైతు కోసం ఆలోచించాల్సిన సమయం వచ్చిం దన్నారు. గత రెండు సంవత్సరాలుగా రైతుకు పంట నష్ట పరిహారం, సబ్సిడి పరికరాలు గాని అందివ్వలేదన్నారు. కరువులో ఉన్న అనంత జిల్లా మొత్తంగా చిన్న సన్నకారు రైతులకు డ్రిప్ స్ప్రింక్లర్లు పరికరాలు నూటికి నూరు శాతం ఉచితంగా ఇవ్వాలన్నారు. గతంలో ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రజా ప్రతినిధులు రైతు పంట పెట్టుబడికి 25వేలు ఇవ్వాలని పలుమార్లు డిమాండ్ చేసిన సంఘటన ఆయన గుర్తు చేశారు. అనంతపురం జిల్లాలో వర్షా భావ పరిస్థితులు తీవ్రంగా నిలుపుకోవడం పర్యవరణ విపత్తుగా గుర్తించా లని ఇన్‌చార్జ్ జిల్లా మంత్రిని ఆయన కోరారు. నీటి సమస్యపై మాట్లాడడానికి అన్ని ప్రజా సంఘాలు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు కాపు గాజుల వాసు, ఓబిసి మాజీ అధ్యక్షులు రామ చెరణం యాదవ్ ఆంజినేయులు, టౌన్ మైనార్టీ అధ్యక్షులు శరమాస్ వలి, ఇంద్రావతి ఓబిలేసు, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు మురళీ, ఎస్సీ సెల్ మహి ళా నాయకురాలు కవిత తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

- ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మనోరంజన్‌రెడ్డి




మాట్లాడుతున్న ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మనోరంజన్‌రెడ్డి

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో**

వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు వారిని కాపాడటానికి సిపిఆర్ పద్ధతుల ద్వారా కాపాడవచ్చని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ మనోరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక శివకృపలో ఆరోగ్య భారతి 25వ వార్షికోత్సవం సందర్భంగా ఆరోగ్య సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆరోగ్య భారతి జిల్లాకార్యదర్శి రామకృష్ణ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా క్షేత్ర సంఘటన కార్యదర్శి కుమారస్వామి, జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ వి.నాగేశ్వరరావు, డాక్టర్ మనోరం జన్‌రెడ్డి, గైనకాలజిస్ట్ శివజ్యోతి, బాలాజీ సింగ్, రమేష్, ఝాన్సీ, మంజుల వాణి పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ మనోహరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యక్తి ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి అంబులెన్స్ వచ్చేంత వరకు వారి చాతి మీద రెండు చేతులతో ఒత్తిడిచేస్తూ వారి నోటి ద్వారా గాలి ఊదాలన్నారు. రోగి అపస్మారక స్థితిలో నుంచి బయటికి వచ్చేంత వరకు ఈ ప్రక్రియ చేయాలన్నారు.

సదస్సులో పాల్గొన్న సభ్యులకు పవర్‌పాయింట్‌ప్రజంటేషన్ చేస్తూడెమో ద్వారా వివరంగా తెలియజేశారు. డాక్టర్ వి.నాగేశ్వరరావు మాట్లా డుతూ.. ఏ ప్రాంతం పంటలను ఆ ప్రాంతం వారు ఆహారంగా తీసుకోవడం ఆరోగ్యకరమన్నారు. కాల విరుద్ధంగా ఆహారం తీసుకో కూడదు అన్నారు. రీసైక్లింగ్ ఆయిల్‌తో చేసిన ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి హానికరమన్నారు. గైనకాలజిస్ట్ శివజ్యోతి మాట్లా డుతూ.. మహిళల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సి నజాగ్ర త్తలను పవర్ పాయింట్‌ప్రజె ంటేషన్ ద్వారా వివరంగా తెలియజే శారు. మహిళలు మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వారు సూచించారు. రాజాసింగ్ ఔషధ మొక్కలు వలన ప్రయోజనాల గురించి తెలియజేశారు. ప్రభుత్వ ఉపా ధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ.. 90 శాతం జబ్బులు ఒత్తిడి వల్ల వస్తున్నాయన్నారు. ఒత్తిడిని జయించాలంటే జ్ఞాన, గాన, ధాన్యం ద్వారా ఒత్తిడిని జయించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రతన్ బాబు, కృష్ణమూర్తి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, ఆగస్టు 04 ప్రభాతవార్త:**

తొగట వీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో అందిస్తున్న ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలని రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని శ్రీ చౌడేశ్వరీదేవి ఆలయం వద్ద తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు సిరిమాలు కృష్ణమూర్తి అధ్యక్షతన నిర్వహి ంచిన ప్రతిభా పురస్కారాలు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని మరింత ఉన్నతంగా ఎదగాలని కోరారు. ప్రభుత్వ పథకాలతో పాటు కుల సంఘాలు అందిస్తున్న ఇలాంటి సహకారాన్ని కూడా పొంది మరింత ఉన్నత విద్యాభ్యాసం చేయాలని కోరారు. సమాజం అభివృద్ధి చెందాలంటే చదువు చాలా అవసరమని పేర్కొన్నారు. తొగటవీర క్షత్రియ విద్యా సంక్షేమ సంఘం అధ్య క్షులు మద్దిలేటి ప్రభాకర్ మాట్లాడుతూ గత 11సంవత్సరాలుగా తొగటవీర విద్యార్థు లకు ప్రతిభా పురస్కారాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు మరింత ఉన్నతంగా ఎదగడానికి ప్రభుత్వ పథకాలను కూడా వినియోగి ంచుకోవాలని కోరారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుం దని పేర్కొ న్నారు. అనంతరం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చేతులమీదుగా ఇంటర్‌లో ప్రథమ బహుమతిని పోలా కస్తూరి, ద్వితీయ బహుమతి శంకర అన్నపూర్ణ, తృతీయ బహుమతి గోరంట్ల శ్రీ పల్లవి లకు అందించారు. అలాగే పదవత రగతి మొదటి బ హుమతి గట్టు తేజశ్రీ, రెం డవ బహుమతి గట్టు సాత్విక, నాగసాయిశ్రీ, మూడవ బహుమతి పురడి భరత్‌కుమార్‌లకు అందించారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమేష్, మున్సిపల్ ఛైర్‌ప ర్సన్ పొరాళ్ల శిల్ప, మాజీ ఛైర్‌పర్సన్ జ్యోతి, మాజీ వైస్ ఛైర్మెన్ వెంకటేశులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు అరవరేఖ, పొరాళ్ల పురుషో త్తం, బండి భారతి, ప్రశాంతి, లక్ష్మి, శారద, పైతోట సంజీవ, పూజారి శ్రీనివా సులు, ఆలయ కమిటి ధర్మకర్త గట్టు శ్రీరాములు, సంఘం సభ్యులు పురడి హనుమంతు, సత్యనారాయణ, లోకేష్, రాజు, శివప్ప, కండే నాగరాజు, కండె గొప్పి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ ఏటిఎంలో రూ.30 లక్షలు చోరీ



ధ్వంసమైన ఏటీఎం

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురం నగరంలోని రామ్‌నగర్ సమీపంలో ఉన్న ఎస్‌బిఐ ఏటీఎంలో భారీ చోరీ జరిగింది. ఏటిఎంను గుర్తు తెలియని దుండగులు గ్యాస్ కట్టర్‌తో పగులగొట్టి అందులో ఉన్న సుమారు రూ.30 లక్షల నగదును ఎత్తుకెళ్లారు. ఏటీఎంలో అలారం సిష్టమ్ పనిచేసి పోలీసులు అక్కడికి చేరుకునే లోపు పరారయ్యారు. సీసీ కెమెరా ఫుటేజీల ఆధారంగా నిందితుల కోసం గాలిస్తున్నారు. అనంతపురం నగరంలోని నాల్గవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


ఉచిత గుండె వైద్యశిబిరానికి విశేషస్పందన

క్రీడల ద్వారా మానసిక ప్రశాంతతోపాటు శారీరక ఆరోగ్యం 4లో..

## వైభవంగా శ్రీచౌడేశ్వరిదేవి జయంతి వేడుకలు



కొటిపి శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారు

హిందూపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త

శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి జయంతిని పురస్కరించుకుని ఆదివారం హిందూపురం పట్టణం, రూరల్ పరిధిలోని కొటిపి శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. మొదట అమ్మవారిని వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలోని కంసలిపేట శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీచౌడేశ్వరిదేవి జయంతి సందర్భంగా పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లిలో అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## శ్రీగాయత్రీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

హిందూపురం టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త



ప్రత్యేక అలంకరణలో శ్రీగాయత్రీదేవి

హిందూపురం పట్టణంలోని ఇందిరానగర్‌లో వెలసిన శ్రీగాయత్రీదేవి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ అమావ్యాసను పురస్కరించుకుని అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం ఆలయం ఆవరణలో ప్రధానార్చకులు సిల్పీ నరసింహయ్య, రామారావు, లక్ష్మీనరసింహలు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మహామంగళహారతి నిర్వహించి భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

## ఘనంగా చౌడేశ్వరి అమ్మవారి జయంతి

కుందుర్పి, ఆగస్టు 4 ప్రభాతవార్త





శ్రీ చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలను కుందుర్పి మండల గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. దేవి జయంతిని పురస్కరించు కుని పట్టణంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నుంచి భక్తి శ్రద్దలతో తప్పేట్లతో మేళ తాళాలతో అమ్మవారిని పల్లకిలో మూడు కిలో మీటర్లు అమ్మవారిని ఊరేగింపు చేశారు. అంతేకాక చౌడేశ్వరిదేవి ఆలయముకు వచ్చిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఆలయం కమిటీ వారు ఏర్పాటు చేశారు.

అమ్మవారి జయంతి వేడుకలను ← నిర్వహిస్తున్న దృశ్యం

## అన్న క్యాంటీన్ పరిశీలించిన అవినాష్ చౌదరి



అన్నా క్యాంటీన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు జన్మదినం సందర్భభంగా రెండు వేల మ ఒక్కలు నాటడమే ప్రధాన ఉద్దేశ్యమని టిడిపి నాయకులు దేవినేని అవినాష్ చౌదరి తెలిపారు. ఆదివారం స్థానిక సీనియర్ నాయకులు మోరెపల్లి మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపి రమేష్‌బాబు, కళ్యాణదుర్గం మండలం కన్వీనర్ గోళ్ల వెంకటేష్, శర్మస్, రమేష్, లక్ష్మినారాయణ, శెట్టూరు మండల నాయకులు గురు ప్రసాద్ తదితరులతో కలిసి నగర వణాన్ని పరిశీలించారు. ఫారెస్ట్ అధికారులతో కలిసి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. రేపు ఉదయాన్నే మొక్కలు నాటే కార్యక్రమంను అందరూ కలిసి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

**అన్నా క్యాంటీన్ పనులు పరిశీలన :** పట్టణంలోని అన్న క్యాంటీన్ పనులను టిడిపి నాయకులతో కలిసి పరిశీలించి అక్కడి పనులు గుంచి అవినాష్ చౌదరి తెలుసుకున్నారు.

## మీసేవ ఫైటర్స్ టీంకు షూ, బాల్స్ అందజేత



షూ, బాల్స్‌ను అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న కెపిఎల్ మ్యాచ్‌లకు సిద్దంగా ఉండి ప్రాక్టీస్ చేసేందుకు టీమ్ యజమానులు మీసేన బాబు, గోళ్ల వెంకటేష్, బద్దేనాయక్, టీం సభ్యులు 17మందికి ఉచితంగా షూ, బాల్స్ పంపిణీ చేయడం జరిగింది.

## ఘనంగా ఫ్రెంషిప్‌డే కార్యక్రమాలు

కళ్యాణదుర్గం టౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

హ్యాపీ ఫ్రెండ్స్ పిప్ డే కళ్యాణదుర్గంలో ఆదివారం చల్లా కాంప్లెక్స్‌లో స్నేహితుల దినోత్సవంను పురస్కరించుకొని కేక్ కత్తించారు. స్నేహనికి కులం, మతం, రంగు, రూపం, ఉండనిదే స్నేహం కావున ఒకరి కష్ట సుఖాల్లో మరొకరుపాలు పంచుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డుగ్రహీత చల్లాకిషోర్‌చౌదరి, జెర్నే లిస్టు లింగప్రసాద్, గుంతకల్లు ఆనందరెడ్డి, కరణం మల్లికార్జున బాబు,ఓబుళరాజు,రోజ్లీ రాజేష్, మరో చోట 1986 క్లాస్ బ్యాచ్ వాళ్లు కలసి జరుపుకొన్నారు.

## స్మశాన వాటిక లేక ప్రజల ఇబ్బందులు

అగళి, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఒక్క ఎస్సీ జనాభాకు తప్ప ఇతర కులాలైన బోయ, వడ్డెర, కంసలి, చాకలి, ఈడిగ, ఇలాంటి బిసి కులాలకు కాపు, మాల వీరికి స్మశాన వాటిక లేకపోవడంతో మండల కేంద్రంలో ప్రజలు మృతి చెందినప్పుడు వారిని పూడ్చ దానికి స్థలం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున సంబంధిత ఎమ్మెల్యే చొరవ తీసుకుని అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా ఉండే విధంగా మండల కేంద్రంలో ఒక ఐదు ఎకరాల్లో బరియల్ గ్రౌండ్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు మండల కేంద్రంలోని ప్రజలు విన్నవించుకుంటున్నారు. అగళి చెరువు వద్ద ఉన్న కేవలం ఐదు సెంట్ల స్థలంలోనే చాకలి, బోయ, ఇతర బిసి కులాల వారు మృతి చెందితే ఆ స్థలంలోనే దశాబ్దాలుగా మృతిచెందిన వారిని పూడుస్తున్నారు. సాక్షాత్తు మాజీ ఎంపిడిఓ మల్లన్న మృతి చెందితే పూడ్చ డానికి స్థలం లేక ఇబ్బందులు పడ్డారు. సంబంధిత అధికారులతోపాటు ఎమ్మెల్యే చొరవ తీసుకుని బరియల్ గ్రౌండ్‌ను ఏర్పాటు చేయాలని అగళి ప్రజలు కోరుతున్నారు.

## రహదారినే కబ్జా చేసి అమ్మేసిన రియాల్టర్లు

**- సహకరించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి**

**- వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కమిటీ నేతలు డిమాండ్**



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

సోమందేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త

పెనుకొండ పట్టణం నుంచి కనాపురం, మంగాపురం, కొండాపురం గ్రామాలకు వెళ్లే రహదారిని కబ్జా చేసి లక్షల రూపాయలకు అమ్మేసిన రియాల్టర్లపై, సహకరించిన అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకొని ప్రజలు సౌకర్యార్థం పాత రోడ్డును కొనసాగిస్తూ ప్రమాదాలను అరికట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సర్కిల్‌లో ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న విలేకరులతో మాట్లాడుతూ.. గత 100 సంవత్సరాల నుంచిర ఎవెన్యూ రికార్డులలో గ్రామ పంచాయితీ రోడ్డుగా నమోదైందని, గ్రామ పంచాయితీ నిధులు లక్షలాది రూపాయలు వెచ్చించి తారు రోడ్డుగా అభివృద్ధి చేశారు. ప్రస్తుత మున్సిపల్ కమిషనర్ నగర పంచాయితీకి సర్వహక్కులు ఉన్నాయని చెబుతూ ఎటువంటి ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా పాత రోడ్డును మార్పు చేస్తూకొత్తరోడ్డుకు అనధికార అనుమతులు ఇచ్చి పై గ్రామాల ప్రజలను రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారని విమర్శించారు. ఇప్పటికే బ్రిలియన్స్ స్కూల్ కరస్పాండెంట్ తిమ్మారెడ్డి ప్రమాదం గురై చనిపోయారని, కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ప్రతిపక్ష పార్టీల నాయకులకు లాభాలు తెచ్చిపెట్టేందుకు, అధికారులకు లక్షలాదిరూపాయలు ముట్టినట్లు ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. అదే విధంగా గత ప్రభుత్వంలో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కూడా గ్రామ ప్రజల సౌకర్యాలను పట్టించుకోకుండా రియాల్టర్లకు సహకరించాలని పేర్కొన్నారు. గతంలో కూడా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాత రోడ్డునే కొనసాగించాలని గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే శంకర్‌నారాయణకి విజ్ఞప్తి చేయగా కొంత వరకు నిలుపుదల చేశారు. మండల సర్వేయర్ పాత రోడ్డును గుర్తించి కొత్త రోడ్డు వల్ల ప్రమాదాలు పొంచి ఉన్నాయని స్కెచ్ ద్వారా తెలిపినారని కానీ మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తులను ఏ మాత్రం పట్టించుకోకుండా, నగర పంచాయితీ అభివృద్ధి గురించి ఆలోచించకుండా మున్సిపల్ కమిషనర్ తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రోడ్డును మార్చడానికి ఉన్న శ్రద్ధ ఏంటో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ.. ఇప్పటికైనా అధికారులు స్పందించి రియాల్టర్ల నుంచి కబ్జాకు గురైన రహదారిని స్వాధీనం చేసుకొని పునరుద్ధరించి, ప్రజలకు ప్రమాదాల నుంచి కాపాడి రక్షణ కల్పించాలని లేనిపక్షంలో డివిజన్ కేంద్రంలో జరిగే ప్రజా వేదికను అడ్డుకుంటామని ప్రతీకా మీడియా ద్వారా అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాముడు, నారాయణ, స్థానిక సిపిఎం పార్టీ సభ్యులు ఉత్తప , తిప్పన్న, కిష్టప్ప, కాలనీలో ఉన్న చుట్టుపక్కల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కరాటేను నిత్య సాధనంగా అలవర్చు కోవాలి



కరాటేలో సర్టిఫికెట్లను అందజేస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త

కరాటేను ప్రతి ఒక్కరూ నిత్యసాధనంగా అలవర్చుకోవాలని హెచ్ఎం రాంప్రసాద్ బీరేస్వామి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సంజయ్ నగర్‌లో గల బిఎస్సార్ బాలుర ఉ న్నత పా ఠశాలలో కరాటే విద్యలో భాగంగా బెల్ట్ గ్రేడింగ్‌కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇంత వరకు కరాటే శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్‌ను నిర్వహించారు. ఈ బెల్ట్ గ్రేడింగ్‌లో సాధించిన విద్యార్థులలో ఎల్లో బెల్ట్‌లో 4, ఆరంజ్ బెల్ట్‌లో 2, గ్రీన్‌బెల్ట్‌లో 5 మంది, బ్లూబెల్ట్‌లో 01, బ్రౌన్ బెల్ట్‌లో 02, బ్లాక్ బెల్ట్‌లో 5 మంది సాధించడం జరిగింది. వీరికి ముఖ్య అతిథుల చేతులు మీదుగా బెల్టును పంపిణీ చేయడం జరిగింది. అనంతరం హెచ్ఎం రాంప్రసాద్ మాట్లాడుతూ.. కరాటే మాస్టర్ గట్టు నాగరాజు మాట్లాడుతూ.. నేటి కాలంలో కరాటే విద్య ఎంతో అవసరమని, ఆ విద్యను నేర్చుకున్న తర్వాత పదిమందికి కూడా నేర్పించాలని తెలిపారు. కరాటే విద్య చక్కటి ఆరోగ్యంతోపాటు, మన ప్రాణ రక్షణకు కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ప్రాథమిక స్థాయి నుంచి తమ కుటుంబములోని పిల్లలను కరాటే విద్యను నేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్, నాగరాజు, రంగనాయకులు, బివిఆర్ చలపతి పాల్గొన్నారు.

## ఘనంగా చైడేశ్వరి దేవి జయంతి వేడుకలు

చెన్నేకొత్తపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త



పూజలు అందుకుంటున్న అమ్మవారు

మండల పరిధిలోని మేడాపురం గ్రామంలో చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాంగ కులస్తుల, ఆరాధ్య దైవమైన చౌడేశ్వరిదేవికి, రకరకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు ఎంతో భక్తి శ్రద్దలతో తమ మొక్కుబడులు తీర్చుకొని చౌడేశ్వరి దేవి కృప ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

## అమ్మవారికి ఆషాఢ బోనాలు

ధర్మవరం రూరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త



బోనాలను తీసుకెళ్తున్న దృశ్యం

పట్టణంలోని పార్థ సారధి నగర్‌లో వెలసి ఉన్న చౌడేశ్వరి దేవి అమ్మ వారికి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని భక్తి శ్రద్దలతో కాలనీ వాసులు బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ.. ప్రతి ఏడాది ఆష్యాఢ మాస బహుళ శుద్ది అమా వాస్య రోజున బోనాలు మోయడం ఆనవాయితీగా వస్తోంది అని., ఆ క్రమంలో భాగంగానే ఈ యేడాది కూడా అమ్మవారికి బోనాలు సమర్పించి అమ్మ కృపకు పాత్రులు అయినట్లు వారు తెలిపారు.

## నేడే సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే రాక

అగళి, ఆగస్టు 4 ప్రభాతవార్త

అగళి మండల సర్వ సభ్య సమావేశానికి 5వ తేది సోమవారం ఎమ్మెల్యే ఎంఎస్.రాజుతోపాటు మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి అగళిలో జరిగే సర్వ సభ్యసమావేశానికి హాజరవుతారని జడ్పిటిసి ఉమేష్ కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. అగళి ఎంపిడిఓ కార్యాలయంలో సర్వ సభ్య సమావేశం నిర్వహిస్తారని ఈ కార్యక్ర మానికి ఎంపిపి, జడ్పిటిసితోపాటు మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు అన్ని శాఖల అధికారులు హాజరు అవుతారని ఏఓ శ్రీనివాసరావు తెలిపారు.

## సీఎం,డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాబిషేకం చేసిన నూతన స్టోర్ డీలర్లు



సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాబిషేకం చేస్తున్న దృశ్యం

డి.హీరేహాళ్, ఆగస్టు 04 ప్రభాతవార్త:

మండలంలో నూతనంగా ఎన్నికైన సోర్టర్ డీలర్లు మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి, ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్‌కు మరియు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చిత్రపటానికి ఆదివారం పాలాబిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన స్టోర్ డీలర్లు పాలాబిషేకం అనంతరం నూతనంగా రేషన్ బియ్యాన్ని లబ్దిదారులకు పంపిణీ చేసి కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎన్నికైన స్టోర్ డీలర్లు మాట్లాడుతూ మండలంలో నూతనంగా స్టోర్ డీలర్లను నియమించడం ఎంతో సంతోషకరమన్నారు. మాపై నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు హనుమం తరెడ్డికి, జిల్లా ఉపాధ్యక్షులు నాగల్లి రాజుకి, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ మోహన్‌రెడ్డికి, మురడి ఎంపిటిసి గంగాధరకి, సోమలాపురం ఎంపిటిసి మొండి మల్లికార్జునకి, మాకాసి వెంకటేష్‌కి, దొడగట్ట రామాంజినేయులుకి, కనిగిరి వన్నూరుస్వామికి, ఓబుళాపురం గ్రామ టిడిపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాధి డి.రామకృష్ణ, యువ నాయకుడు తాయప్ప, దుర్గప్ప, బిబిఆర్, బించే బసప్ప, రాజు, కోటి బసవ, మాజీ పీల్డ్ అసిస్టెంట్ కొల్లారప్ప, రాము, బసప్ప, మంజు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పాఠశాలలో కలిసిన పూర్వ విద్యార్థులు

గుడిబండ, ఆగస్టు 4 ప్రభాతవార్త

గుడిబండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006వ సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా అందరూ కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు గతంలో తామంతా కలిసి చదువుకున్న పాఠశాలలో చదివిన తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫోటో స్టూడియో ఉమేష్, శ్రీలేఖ, నటరాజ్, అంబికా, అంజమ్మ, పవన్, రవీం ద్ర, చిక్కణ్ణ, బుడెన్ తదితర స్నేహితులు పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు

**- భక్తి శ్రద్దలతో బోనాలు సమర్పించిన మహిళా భక్తాదులు**



బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

సోమందేపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాత ఊరిలో వెలసిన శ్రీ చౌడేశ్వరి మాత జయంతి ఉత్సవాలను ఆదివారం ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య, తొగత వీర క్షత్రియ కుల సంఘం అధ్యక్షుడు సిసి.హరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో చౌడేశ్వరి దేవి జయంతి సందర్భంగా తొలిసారి కుల మతాలకతీతంగా బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున బోనాల ఉత్సవంలో భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లోని పెద్దమ్మగుడి నుంచి గ్రామంలోని పుర వీధులలో ఊరేగింపుగా చౌడేశ్వరి మాత ఆలయం వరకు వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాలతో ఎంపి పార్థసారధి అల్లుడు శశి భూషణ్ పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి జయంతి ఉత్సవాల్లో వేలాదిగా పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతపురం ఆలయ కమిటీ, జ్యోతి సంఘం సమితి సభ్యులు డిసి ఈశ్వరయ్య దంపతులను, సిసి హరిను పూలమాలలు వేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎటువంటి ఆటంకాలు కలగకుండా అమ్మవారి జయంతి ఉత్సాలు విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం ప్రత్యేక అలంకరణలో అమ్మవారు



ప్రభాతవార్త, గోరంట్ల ఆగస్టు 04

గోరంట్ల పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పుష్పాలంకరణ, అభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## విద్యారంగంలో ఉన్నత స్థాయిలో రాణించాలి



విద్యార్థులకు పురస్కారాలు అందచేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త

నేటి పోటీ ప్రపంచంలో తమ ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా విద్యార్థులు విద్యాపరంగా రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని టిడిపి గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, దక్షిణభారతదేశ బలిజ సంఘం కార్యదర్శి రాముడు పిలుపునిచ్చారు. స్థానిక స్పందన ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు, పురస్కారాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అణగారిన బలిజల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పాటులో జనసేనాని పవన్‌కళ్యాణ్ పాత్ర మరువలేనిదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో బలిజ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఉచిత పంపిణీకి చర్యలు తీసుకోవాలి



కార్యదర్శి మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 4 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వంప్రజలు, భవన నిర్మాణ కార్మికుల సౌకర్యార్థం ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తున్నప్పటికి గుంతకల్లు నియోజకవర్గంలో అమలు కావడంలేదని సిపిఐ పార్టీ నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ రూరల్ ప్రాంతాల నుండి ఇసుక తెచ్చుకోవాలంటే రవాణా చార్జీలు పెనుభారంగా మారాయన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కల్పించుకుని ఉచితంగా ఇసుక ప్రజలకు అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సహాయ కార్యదర్శి రమేష్‌బాబు, మండల కార్యదర్శి రామదాస్, రాజు, నరసింహాచారి, వెంకటరాముడు, రామకృష్ణ, షఫి, డేనియల్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**- అధ్యక్షులు వేలూరు మరియప్ప**



వైద్య చికిత్సలు చేస్తున్న డాక్టర్లు

కణేకల్లు, ఆగస్టు 04 ప్రభాతవార్త:

కణేకల్లు మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయం ఫంక్షన్ హాల్ నందు లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లైన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి 180మంది పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. అనంతపురం శ్రీకర హాస్పెటల్ డాక్టర్ చిట్టా బృందంచే ప్రజలకు ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. వైద్యసేవలకు వచ్చిన వారికి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వేలూరు మరియప్ప, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి చాంద్‌బాష, అధికారి మాబూసాబ్, రాజులు, కలేకుర్తి లాలేప్ప, అశోక్‌గౌడ, బిటి రమేష్, గోపులాపురం ఆదిరైస్‌మిల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాలస్తీనా పై ఇజ్రాయిల్ దాడులను ఖండిస్తున్నాం



నిరసన తెలియజేస్తున్న ముస్లీం సోదరులు

కణేకల్లు, ఆగస్టు 04 ప్రభాతవార్త:

కణేకల్లు పట్టణం రాంనగర్ నందు ఈద్గా మైదానం నందు కణేకల్లు ముస్లిం సోదరులంతా ముస్లీమ్ కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గౌస్‌పీర్ మాట్లాడుతూ ముస్లీం సభ్యులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఆ సమస్యల పట్ల పోరాడి పేద ప్రజల కోసం ఈ కమిటి ముఖ్య ఉద్దేశమన్నారు. అందులో భాగమైన పాలస్తీనా పై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూ అమెరికా దేశం ప్రధాన పాత్ర వహిస్తున్న ఆ దేశం ఇజ్రాయిల్‌కు సపోర్ట్ చేయడం ఇది చాలా భాదాకరమన్నారు. కాబట్టి పాలస్తీనాకు ప్రత్యేకదేశం ప్రకటించాలని, ఇండియా ప్రజలంతా పాలస్తీనాపై మద్దత్తుగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కణేకల్లు మండల ముస్లీంల సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగారూ ఇటువైపు చూడరూ..

అగళి, ఆగస్టు 4 ప్రభాతవార్త

పేరుగొప్ప ఊరు దిబ్బ అనే చందంగా అగళి మండల పరిస్థితి మారింది. పేరుకేమో మండల కేంద్రం కానీ, మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కర్ణాటక ప్రాంతాల నుంచి హిందూపురం, పెనుకొండ, తదితర ప్రాంతాల నుంచి పదుల సంఖ్యలో బస్సులు మండల కేంద్రంలో తిరుగుతున్నాయి కానీ అగళిలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు ఇతర ప్రాంతాలకు ప్రయాణంచేయాలంటే బస్టాండ్ సౌకర్యం లేకపోవడంతో టీ బంకులు, కిరాణా షాపుల వద్ద బహిరంగ ప్రదేశాలల్లో గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంది. వాన వచ్చినా, అధికంగా ఎండ వచ్చినా, గాలి వీచినా బస్సుల కోసం బస్టాండ్ లేకపోవడంతో బహిరంగంగానే పిల్లా జల్లాతో నిల్చుండాల్సిన పరిస్థితి, వృద్దులు, రోగులు, గర్భిణీలు అనారోగ్యంతో ఉన్న వారు బస్టాండ్ లేకపోవడంతో ఏకంగా గంటల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి. దీనికితోడు బహిర్భూమికి పోవాలన్నా మరుగుదొడ్లు లేకపోవడంతో ముఖ్యంగా మహిళ్యా ప్రయాణికుల పరిస్థితి చెప్పనలవికావు. నిల్చునడానికి స్థలం లేకపోతే ఇక మరుగుదొడ్లు కూడా లేవు కావున వారి పరిస్థితి ఎలా ఉంటుందో అర్థంచ ఏసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకే ఎమ్మెల్యేచొరవ తీసుకుని అగళిలో బస్టాండ్ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాట

గుడిబండ, ఆగస్టు 4 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని మందలపల్లి గ్రామ పంచాయితీలో 6 షాపింగ్ కాంప్లెక్స్ రూములకు మంగళవారం 6వ తేదిన ఉ దయం 10 గంటలకు సర్పంచు అశ్వత్, ఈఓఆర్డి నాగరాజునాయక్ ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కార్యదర్శి అమరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆసక్తిగల వారు ఈ వేలంపాటలో పాల్గొనే వ్యక్తులు 30వేల రూపాయలు ధరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనవచ్చని, అలాగే వేలంపాటలో పాల్గొనే వ్యక్తులు గ్రామపంచాయితీకి ఎలాంటి బకాయిలు ఉండరాదని, పంచాయితీ నియమ నిబంధనల ప్రకారం వేలంపాట నిర్వహించబడునని వేలం దక్కించుకున్నవారు అదే రోజు మొత్తం డబ్బులు పంచాయితీకి చెల్లించాలని అన్నారు.

03ATP04_03ATP04.qxd 04-08-2024 PM 11:36 Page 1



## వివిధ సమస్యలపై ఎస్‌టియు ఉపాధ్యాయుల సమావేశం



మాట్లాడుతున్నఎస్టీయూ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

ఎస్‌టియు నగర కార్యవర్గ సమావేశాన్ని ఎస్టీయు కార్యాల యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ కమిటీ కన్వీనర్ ఫణిభూషణ్ మున్సిపల్ ఉపాధ్యాయులు, కార్పోరేషన్ ఉపాధ్యాయుల సమ స్యలను తెలియజేశారు. ముఖ్య ంగా మున్సిపల్ కార్పోరేషన్‌లో చాలా కాలమైనా ప్రమోషన్లు నిర్వహి ంచకపోవడం, బదిలీలు నిర్వహించకపోవడంతో కొన్ని పాఠశాలల్లో ఉ పాధ్యా యుల కొరత తీవ్రంగా ఉంది. ఆగస్టు నెల మొదలైన ఉపాధ్యాయుల సర్దుబాటు చేయకపోవడం శోచనీయమని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యా యులకు వెంటనే ఐఆర్ ప్రకటించి పిఆర్‌సి కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. పాఠశాలల్లో రేషనలైజేషన్ జరిపి విద్యార్థులు, ఎక్కువగా ఉన్న పాఠశాలలకు శాశ్వతంగా పోస్టులను సర్దుబాటు చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు రమణారెడ్డి, రామాంజినేయులు, జిల్లా నాయకులు మురళీకృష్ణ, విరూపా క్షగౌడ్, వేణుగోపాల్, కృష్ణమూరి నాయుడు, నగర నాయకులు సురేష్‌కుమార్ ప్రభాకర్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా డిఎస్సీ మెటీరియల్ పంపిణీ



మెటీరియల్‌ను చూపుతున్న డిఎస్సీ అభ్యర్థులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.బిఆర్. అంబేద్కర్ అక్కుల ప్ప ఆధ్వ ర్యంలో ఉచిత డిఎస్సీ మెటీరి యల్ పంపిణీ కార్యక్రమాన్ని వాల్మీకి కళ్యాణ మండపం రుద్రంపేట బైపాస్‌లో నిర్వహించారు. దాదాపు 250 మంది విద్యార్థిని విద్యార్థులు డిఎస్సీ గ్రాండ్ టెస్ట్ లు హాజరై ప్రతిభను చాటారు. ఇందులో 150 మందికి డిఎస్సీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందన్నార. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ.. చదువుకున్న వ్యక్తులకు సమాజంలో మంచి గౌరవ మర్యా దలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సీఈఓ బోయ ఈశ్వర్, ఎంవిఐ వర ప్రసాద్, అమరావతి ఆసుపత్రి ఎండి అంకె ముత్యాలన్న, తిమ్మయ్య, వాల్మీకి సీనియర్ నాయకులు వాల్మీకి ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తన కుమార్ కోశాధికారి పవన్‌కుమార్ భాగ్యరాజు ఈశ్వరు శ్రీనివాసులు, రామాంజినేయులు శంకర్ దాదులు రయ్య, మంజునాథ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ జన్మదిన వేడుకలు.

అనంతపురం రూరల్,ఆగస్టు04ప్రభాతవార్త:



జింకా సూర్యనారాయణ పుట్టినరోజు సందర్బంగా కేక్ కట్ చేసి అన్నదానం చేస్తున్న డీలర్ కుల్లాయిబాబు,టిడిపి నాయకులు.

అనంత రూరల్ మండల టిడిపి కన్వీనర్ జింకా సూర్యనారాయణ జన్మదిన వేడుకలు రూరల్ మండల టిడిపి నాయకులు,స్టోర్ డీలర్లు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం సూర్యనారాయణ జన్మదిన వేడు కలను రూరల్ మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పం చులు,మాజీ ఎంపిటిసిలు,టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించి అనంతరం వారు కేక్ కట్‌చేసిసూర్యనారాయణకు పుష్పగుచ్చాలు అందజేసి పుట్టీనరోజు శుభాకా ంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ రూరల్ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ జన్మదిన వేడుకలను రూరల్ పంచాయితీలోని టిడిపి నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగింద న్నారు. సూర్యనారాయణ నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యు లతో సంతోమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం వారు పలు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీచౌడేశ్వరిదేవికి ప్రత్యేక పూజలు



తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 4 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణం యల్లనూ రురోడ్డు వాటర్‌ట్యా ంక్ వద్ద వున్న శ్రీచౌడేశ్వరిదేవి ఆల యంలో ఆదివారంప్రత్యే క పూజలు నిర్వహించారు. ఆషా ఢమాసం అమావాస్య శ్రీచౌడే శ్వరిదేవి జయంతిని పురస్క రించుకుని దసరా ఉత్స వ సమితి ఆధ్వర్యంలో అమ్మవా రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను అందచేశారు. ఈ కార్యక్ర మంలో దసరా ఉత్స వ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు అమిలినేని జన్మదినం సందర్భంగా రక్తదానం

కుందుర్పి, ఆగస్టు 4 ప్రభాతవార్త

కుందుర్పి మండలం నుంచి 36 గ్రామాల్లో టిడిపి కార్యకర్తలు రక్తదానం చేసి సమాజ సేవకు కృషి చేయాలని టిడిపి కార్యకర్తలు, కుందుర్పి మండల కన్వీనర్ ధనుంజయ కోరారు. ఈ నెల 5న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు జన్మదినం సందర్భంగా నిర్వహించాలన్నారు. ఇందులో భాగంగా కళ్యాణ దుర్గంలోని ప్రజా వేదిక కార్యక్రమంలో మెగా రక్తదాన శిబిరాన్ని రెడ్ క్రాస్ సొసైటీ వారు ఏర్పాటు చేశారు. కావున టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కళ్యాణదుర్గానికి తరలి వచ్చి రక్తదానం చేయాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరితల్లి జయంతి వేడుకలు



చౌడేశ్వరిదేవి

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 4, ప్రభాతవార్త : మండల పరిధిలోని అల్లా పల్లి పంచా యితీ మజరా చౌడం పల్లిలో కొలువై కొలిచేవారికి కొంగుబంగారమై విరాజిల్లుతున్న మహిమా న్విత గ్రామదేవత చౌడేశ్వరితల్లి జయంతి వేడుక లను ఆదివారం ఆ గ్రామప్ర జలు, భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చౌడేశ్వరి అమ ్మవారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి ఆలయ అర్చకులు శివరామ్ ఆధ్వర్యంలో అభిషేకాలు, అర్చనలు జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాద వినియోగం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలతో పాటు సమీప గ్రామాల నుండి ప్రజలు అమ్మవారి పూజల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి ఉత్సవాలు



ప్రత్యేక అలంకరణలో చౌడేశ్వరి అమ్మవారు

శింగనమల, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద వెలిసిన చౌడేశ్వరి దేవి అమ్మవా రి జయంతి ఉత్స వాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా చౌడేశ్వరి దేవిని ప్రత్యేకంగా అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న చౌడేశ్వరి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వచ్చిన భక్తాదులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గ్రామ ప్రజలు ఎవరు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడకుండా నీరు అందిస్తాం



బోరుకు మరమత్తులు చేయితున్న ఎంపిటిసి కృష్ణారెడ్డి,టిడిపి నాయకులు

అనంతపురం రూరల్,ఆగస్టు04ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీలో నివసించే ప్రజలు ఎవరు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడకుండా వారికి నీరు అందిస్తామని ఎంపిటిసి కృష్ణారెడ్డి,టిడిపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలోని ఏ గ్రామంలో ప్రజలు తాగునీటీ సమస్యతో ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశించడంతో ఆమె ఆదేశాల మేరకు ఆదివారం రాచానపల్లి పంచాయితీలోని బోర్ల నుంచి నీరు సరఫరా కాక ప్రజలందరు ఇబ్బందులు పడుతుండంతో వెంటనే బోరుకు మరమత్తులు చేయితుండంతో గ్రామానికి చెందిన రైతు మధుసూధన్‌రెడ్డి తన సోంత బోరు నుంచి తాగునీరు పైపులైన్ ఏర్పాటు చేసుకోమని చెప్పడంతో ఆయన బోరు నుంచి నూతనంగా పైపులైన్ పనులు పంచాయితీ కార్మికులతో చేయించి ప్రజలకు తాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిల్లా నాగరాజు,బుల్లెట్ రఫి,వీరేష్,పుత్తా రాజా,వెంకటరాముడు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బలిజ సంఘం కన్వీనర్ దాసరి రాముకు ఘనసన్మానం



బలిజ సంఘం కన్వీనర్‌ను సన్మానిస్తున్న ఉప సర్పంచు కాసా చంద్ర మోహన్

యాడికి, ఆగస్టు 4 ప్రభాతవార్త

దక్షిణభారతదేశ కాపు, తెలగ, ఒంటరి, బలిజ సంఘం కన్వీనర్ దాసరి రాము ఆదివారం మండల కేంద్రంలో పర్యటించారు. రాయలసీమ జిల్లాల పర్యటనలో భాగంగా ఆయన యాడికి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు బలిజ సంఘం అధ్యక్షులు హరి, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్‌లు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయనను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సంఘం సభ్యులు అభివృద్ధి గురించి, తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో యాడికి బలిజ సంఘం నాయకులు, పలు కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు



వివరాలు వెల్లడిస్తున్న ఎస్ఐ హేమాద్రి

పుట్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని కడవకల్లు గ్రామంలో గత నెల 24వతే దీన కురాకుల ఆదినారా యణ అనే వ్యక్తి ఇంటిలో జరిగిన చోరీ కేసును ఛేదించినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక పోలీసుస్టే షన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ ఆదినారాయణ కుటుంబసభ్యులతో కలిసి ఊరికి వెళ్లిన సమయంలో ఇంటిలో వున్న బీరువాను పగులగొట్టి అందులో వున్న 30 వేల రూపాయల నగదు, 6 గ్రాముల బంగారు కమ్మలు అపహరించారన్నారు. ఈ సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ కేసుకు సంబం ధించి నిందితుడైన కడవకల్లు గ్రామానికి చెందిన నగిరి నారాయణమూర్తిని కడవకల్లు క్రాస్ వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద నుండి నగదు, బంగారు కమ్మ లను రికవరీ చేసి నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు



పెద్దమ్మ తల్లికి పూజలు నిర్వహించిన దృశ్యం

యల్లనూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాతపేటలో వెలసిన పెద్దమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆషాడ మాసం అమావాస్యను పురస్కరించుకుని ఉదయంన అమ్మ వారికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారికి దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## పంట నమోదు చేసుకోండి - ఏఒ

పుట్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో 2024 ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలకు ఈ-పంట ద్వారా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కాత్యాయిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం పాసుపుస్తకం, ఆధార్ పత్రాలకు సంబంధించి గ్రామ వ్యవసాయ, ఉద్యాన అసిస్టెంట్‌ను సంప్రదించి ఖరీఫ్ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఖరీఫ్ 2024-25లో సాగు చేసిన ప్రతి ఎకరా ప్రతి పంట తప్పనిసరిగా ఈ-క్రాప్‌లో నమోదు చేయాలని పుట్లూరు మండల అన్ని గ్రామ వ్యవసాయ, ఉద్యాన విస్తరణ అధికారులకు సూచించారు. ఏదైనా సమాచారం కొరకు మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలని ఆమె తెలియచేశారు.

## ఘనంగా మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ జన్మదిన వేడుకలు

### నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోమంగా జీవించాలి - జింకా సూర్యనారాయణ పుట్టీనరోజు సందర్బంగా అన్నదానం.

అనంతపురం రూరల్, ఆగస్టు 04 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గం అనంత రూరల్ మండలం రాచానపల్లి మాజీ సర్పంచ్,మండల టిడిపి కన్వీనర్ జింకా సూర్యనారాయణజన్మదిన వేడుకల సందర్భంగా రూరల్ మం డలంలలోని సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు,మాజీ ఎంపిటిసిలు,వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు,స్టోర్ డీలర్లు, టిడిపి నాయకులు,కార్యకర్తలు ఆయన ఇంటీకి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి పుట్టీనరోజు శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం సిండికేట్ నగర్ స్టోర్ డీలర్ కుళ్లాయిబాబు ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి వారు కేక్ కట్ చేసి గ్రామంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ జన్మదిన వేడుకలను రూరల్ పంచాయితీలోని నాయకులతో పాటు సిండికేట్‌నగర్‌లో ఘనంగా నిర్వహి స్తుకోవడం జరిగింద న్నారు.టిడిపి అదిష్టనం, మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ జింకా సూర్యనారాయణను మండల కన్వీనర్‌గా ప్రకటించినప్పటీ నుంచి ఎంతో భాధ్యతతో పని చేసి ముందుకు సాగుతూ మండలంలోని టిడిపి నాయకులను ఒక తాటీపై తీసుకవచ్చి వైకాపా పాలనలో ఎన్నో కష్టలు పడి రూరల్‌లో టిడిపి నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటు పరి టాల కుటుంబ సభ్యులు ఆదేశాలను పాటీస్తూ 2024 ఎన్నికలల్లో పరి టాల సునీత గెలిపే లక్ష్యంగా పని చేసి రూరల్‌లోని టిడిపి నాయకులను,కార్యకర్తలను కలుపుకుని పరిటాల సునీతమ్మకు అధిక మోజార్టీ తీసుకరావడం జరిగిందని అలాంటీ జింకా సూర్య నారాయణ నూరేళ్లు ఆరోగ్యంగా ను,కుటుంబ సభ్యులతో సంతోమ ంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.



జింకా సూర్యనారాయణ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అన్నదానం చేస్తున్న డీలర్ కుల్లాయిబాబు,టిడిపి నాయకులు.

అనంతరం వారు సిండికేట్‌నగర్‌లో డిలర్ కుళ్లాబాబుతో కలసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీకి పామిడి సలీమ్ రాజీనామా



పామిడి సలీమ్

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త

వైఎస్సా ర్ కాంగ్రెస్ పార్టీకు, మండల పరిషత్ కో ఆప్షన్ మెంబర్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పామిడి సలీమ్ తెలిపారు. ఆదివారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముస్లింల సమస్యలు పరిష్కరించడంలో పార్టీ విఫలమైనందున, నాయకత్వ సిద్ధాంతాలు నచ్చక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు, మండల కో ఆప్షన్ మెంబర్ పదవికు రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. ఇకపై తనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు ఏవిధమైన సంబంధం ఉండదని పామిడి సలీమ్ స్పష్టం చేశారు.

## ట్రిపుల్ ఐటీకు ఎంపికైన ముల్లా ముజామ్మిల్



ఉరవకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త

పట్టణానికి చెందిన ముల్లా ముజామ్మిల్ అనే విద్యార్థి ఒంగోలులోని ట్రిపుల్ ఐటీ (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్)లో సీటు సాధించాడు. పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ముల్లా ముజామ్మిల్ 10వ తరగతి పరీక్షల్లో 565 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచాడు. అతన్ని 2వ విడత కింద ట్రిపుల్ ఐటీకు ఎంపిక చేసిన అధికారులు ఈనెల 9వ తేదీన కడప జిల్లా ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటీలో జరిగే కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని సమాచారం అందించారు.

## భక్తిశ్రద్ధలతో చౌడేశ్వరి అమ్మవారి జయంతోత్సవాలు



ప్రత్యేకాలంకరణలో ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారి మూలవిరాట్, రామలింగ చౌడేశ్వరి అమ్మవారి మూలవిరాట్



ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త

జగజ్జనని చౌడేశ్వరి అమ్మవారి జయంతోత్స వాలు స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్స రం ఆషాడ శుద్ధ అమావాస్య ఆదివారం ఉరవకొండలో అంత్యంత వైభవంగా జరిగాయి. పట్టణంలోని కెనరా బ్యాంకు సమీపంలోని ఉరగాద్రి చౌడేశ్వరి, గాంధీ బజార్ ప్రాతంలోని పురమానుకట్ట చౌడేశ్వరి, కుమ్మరి వీధిలోని కోట చౌడేశ్వరి, 4వ వార్డులోని పెద్ద చౌడేశ్వరిదేవి, 11వ వార్డులోని రామలింగ చౌడేశ్వరిదేవి, చౌడేశ్వరి కాలనీలోని చౌడేశ్వరిదేవి ఆలయాల్లో ఉదయం మొదలు రాత్రి వరకు అమ్మవారి మూలవిరాట్‌లకు విశేష అభిషేకాలు, ప్రత్యేకాలంకరణలు, అర్చనలు, పల్లకీ సేవలు, మహామంగళహారతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఉదయం నుండి భక్తులతో ఆలయాలు కిటకిటలాడగా ప్రతి ఆలయంలోనూ భక్తులకు మధ్యాన్నం అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.

## ఘనంగా శ్రీచౌడేశ్వరిదేవి జయంతి వేడుకలు



శ్రీచౌడేశ్వరి దేవి అమ్మవారికి పూజలు నిర్వహించి న దృశ్యం

పుట్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని చెరువు కట్ట వద్ద వెలసిన శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో అమ్మవారి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అదేవిధంగా హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టిడిపి నాయకులు

పుట్లూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని కోమటికు ంట్ల గ్రామంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ జన్మదిన వేడుకలను మండల తేదేపా నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గ్రామానికి టిడిపి నాయకులు చవ్వా కులశేఖ ర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపు కున్నారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తేదేపా నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు పరిష్కారం



బోరును పరిశీలిస్తున్న అధికారులు

యల్లనూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండలంలోని కూచివారి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే బం డారు శ్రావణిశ్రీ ఆదేశాల మేర కు ఆదివారం నీటి సమస్యను అధికారులు పరిష్కరించారు. ఎంపిడిఒ వీర్రాజు, సర్పంచు ఆదినారాయణస్వామి, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ సుప్రజ గ్రామంలో వున్న 12 బోర్లను పరిశీలించి వాటి నుండి నీరు వచ్చేలా చర్యలు చేపట్టారు. దీంతో గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారమైందని అధికారులు తెలిపారు.

## వైభవంగా శ్రీ చౌడేశ్వరీ జయంతి వేడుకలు

### - వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు...



అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, ఆగస్టు 04 ప్రభాతవార్త:

పట్టణంలోని నేసేపేటలో వెలసిన శ్రీ చౌడేశ్వరీ దేవి జయంతిని ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయాన్నే ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. వందలాది మంది మహిళలు అమ్మవారికి వడిబియ్యం సమర్పించారు. అనంతరం అమ్మవారికి మహామంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా సహస్ర లలిత నామార్చన కార్యక్రమం చేపట్టారు. ఈ జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మాజీ ఛైర్‌పర్సన్ జ్యోతి, ఆలయ ధర్మకర్త గట్టు శ్రీరాములు, అధ్యక్షులు సిరిమల కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు మద్దిలేటి ప్రబాకర, ప్రధాన కార్యదర్శి పురడి హనుమంతు, కోశాధికారులు మద్దిలేటి సత్యనారాయణ, గుద్దేటి లోకేష్, పలువురు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వందలాది మంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**డిపిఈపి స్కూల్‌కు కొత్తపేరు:** 15వ వార్డులోని డిపిఈపి స్కూల్‌కు కొత్త పేరుగా శ్రీ చౌడేశ్వరీ దేవి పురపాలక ప్రాథమిక పాఠశాలగా మార్చడంతో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హర్షం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హంద్రీనీవా పిల్ల కాలువలో రాళ్లు, మట్టి తొలగింపు

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త

మండల పరిధిలోని మోపిడి గ్రామంవద్ద హంద్రీనీవా పిల్ల కాలువను వ్యాసాపురం గ్రామ రైతులు స్వచ్ఛంధంగా శుభ్రం చేసుకున్నారు. గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం హంద్రీనీవా నీటిని నేరుగా కుప్పంకు తరలించే క్రమంలో పిల్ల కాలువ తూముకు రాతిగుండ్లు, మట్టిని అడ్డుగా వేయించి మూసివేసిన విషయం తెలిసిందే. శ్రీశైలం జలాశయం నుండి హంద్రీనీవాకు కృష్ణా జలాలను విడుదల చేసిన క్రమంలో మరో ఐదారు రోజుల్లో నీరు వచ్చే పరిస్థితులు ఉండటంతో వ్యాసాపురం గ్రామ సర్పంచ్ కె.సీతారాములు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన రైతులు చేయి చేయి కలిపి తమ సొంత డబ్బుతో జేసీబీను ఏర్పాటు చేసుకొని కాలువను, పిల్ల కాలువ తూముకు అడ్డుగా వేసిన రాళ్లు, మట్టిని తొలగించుకున్నారు.



రాతిగుండ్లు, మట్టిని జేసీబీ సాయంతో తొలగిస్తున్న వ్యాసాపురం రైతులు

## పంపనూరులో శ్రావణమాస ఉత్సవాలకు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆహ్వానం



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో
ఆత్మకూరు మండలం, పంపనూరు క్షేత్రంలో ఈనెల 8వ తేది నుంచి జరగనున్న శ్రావణమాస ఉత్సవాలకు మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆలయ నిర్వాహకులు ఆహ్వానం పలికారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయానికి వచ్చిన ఆలయ నిర్వాహకులు, ఆమెకు ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం శ్రావణమాసం ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమాలు వంటి వాటి గురించి పరిటాల సునీత తెలుసుకున్నారు. ఈ నెల 8, 9, 10, 11, 18, 25 వచ్చే నెల 1వతేదిన ప్రత్యేక కార్యక్రమాలు ఉన్నట్లు వారు వివరించారు. 8వ తేది నాగులచవితి వేడుకను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కచ్చితంగాఉత్సవాల్లో పాల్గొంటానని పరిటాలసునీత అన్నారు. ఆ సుబ్రహ్మణ్ణేశ్వర స్వామి కృపాకటాక్షాలు జిల్లా ప్రజలందరికీ ఉండాలనని ఆమె ఆకాంక్షించారు.

## ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు

**- ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ప్రత్యేక పూజలు**
**- ఘనంగా సత్కరించి తీర్థ ప్రసాదాలు అందించిన ఆలయ ధర్మకర్త కొత్త శరత్**





ఉరగాద్రి రామలింగ చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఆగస్టు 4 ప్రభాతవార్త
ఉరవకొండ పట్టణంలోని ప్రసిద్ధ ఉరగాద్రి రామలింగ చౌడేశ్వరి అమ్మ వారిని చౌడేశ్వరి జయంతి సందర్భ ంగా ఆదివారం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, అనంతపురం మాజీ పార్లమె ంటు సభ్యుడు తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి దర్శిం చుకున్నారు. ఉదయం తొలుత మాజీ ఎమ్మెల్యే వై.విశ్వే శ్వరరెడ్డి, మధ్యాన్నం మాజీ ఎంపీ తలారి రంగయ్య, సాయంత్రం ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఆలయానికి రాగా ఆలయ ధర్మకర్త కొత్త శరత్ వారికి ఘనంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకున్న వారు ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. ఆలయ ధర్మకర్త కొత్త శరత్ వారికి శాలువాలుకప్పి పూల మాలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందించారు.
కాగా చౌడే శ్వరి జయంతిను పురస్కరించుకొని అమ్మవారికి తెల్లవారుజామున విశేష అభిషేకాలు కొనసాగగా ప్రత్యేకంగా అలంకరణచేసి పూజలు నిర్వహించారు. ఉదయం మోదలు రాత్రి వరకు అమ్మవారిని వంద లాది భక్తులు దర్శిం చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఎస్సీ వర్గీకరణ అనుకూల తీర్పుపై అప్పీల్‌కు మాలమహానాడు

**- సుప్రీంకోర్టు ఏడుగురు ధర్మాసనం తీర్పుపై అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన**



నిరసన తెలుపుతున్న మాల మహానాడు నాయకులు

పామిడి, ఆగస్టు 04 ప్రభాతవార్త
ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఏడుగులు జడ్జీల ధర్మాసనం ఇచ్చిన తీర్పు మాలమహానాడుకు ఆమోదయోగ్యం కాదని అందువల్ల మా జాతీయ నాయకత్వం తొమ్మిది మంది జడ్జీల ధర్మాసనాన్ని ఆశ్రయించి అప్పీల్ చేస్తున్నట్లు ఆసంఘం జిల్లా అద్యక్షులు కే.వి.చలపతి పేర్కొన్నారు. పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పూలమాలలతో నివాళులు అర్పించిన మాలమహానాడు జిల్లా అద్యక్షులు కే.వి.చలపతి సుప్రీంకోర్టు సాక్షిగా భారత రాజ్యాంగం ఖూనీ అయ్యిందని ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఏడుగురు జడ్జీల ధర్మాసనం తీర్పుపై నిర సన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వటం ధుర్మార్గం అని వెంటనే వారంతా తమ తీర్పుపై పునరాలోచి ంచాలని డిమాండ్ చేశారు. గతంలో మాల మాదిగల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి చిచ్చును రగిల్చి ఓటుబ్యాంకు రాజకీయాలతో తమ పబ్బం గడుపుకున్న తెలుగుదేశంపార్టీ ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వంతో కలిసి తిరిగి అదే రాజకీయ లబ్ది కోసం చేస్తున్న కుటిల రాజకీయాలకు మాలలు బలిపశువులు అయ్యారని వాపోయారు. మాలమహానాడు జాతీయ నాయకత్వం త్వరలోనే సుప్రీంకోర్టు ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ తొమ్మిది మంది జడ్జీల ధర్మాసనాన్ని ఆశ్రయించి అప్పీల్ చేస్తు ందని అందువల్ల అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని లేనిపక్షం లో ఆయా పార్టీల కార్యాల యా లను ముట్ట డిస్తామని కే.వి. చలపతి హెచ్చరిం చారు. నిరసన కార్య క్ర మంలో ఆసంఘం నాయ కులు కడ్డీల రాజు, ప్రచ ండ, ఓబులేసు, అంజి, రవి, రమేష్, రామా ంజ నేయులు, భార్గవ్, జితేం దర్, శివ, ఆనంద్, ఉపేం దర్, వెంకట్, సుధాకర్, రాము, యోగేశ్వర్, వంశీ తదిత రులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా మానసిక ప్రశాంతతోపాటు శారీరక ఆరోగ్యం

**- సిఐ విశ్వనాథ్ చౌదరి**



సర్టిపికెట్లను అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త
డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఇండోర్ స్టేడియం అసోషియేషన్ ఆధ్వర్యంలో ఇంటర్నల్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలలో తన వంతు సహకారం అందిస్తున్న రవికాంత్ రమణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లా డుతూ.. గతంలో ఇండోర్ స్టేడియంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించామని మున్ముందు ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించినా తన సహకరాన్ని అంది స్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. క్రీడాకారులు గెలుపోట ములను సమానంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. సిఐ విశ్వనాథ చౌదరి మాట్లాడుతూ.. క్రీడల ద్వారా మానసిక ప్రశాంతతోపాటు శారీరక ఆరోగ్యం లభిస్తుందన్నారు. ఈపోటీలలో రైపర్ రవీంధ్రరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి మొదటి స్థానంలో నిలవగా టీచర్ రామాంజినేయులు కాంట్రాక్టర్ హనుమం తరెడ్డి రెండవ స్థానంలో నిలువగా మూడో స్థానంలో పీఈటీ నర సింహారెడ్డి, బాబు నిలిచారు., ఈ కార్యక్రమంలో ఇండోర్ స్టేడి యం అధ్యక్షులు ఎన్‌వైకె శ్రీని వాస్, సెక్రెటరీ డాక్టర్ సుబ్బా రావు కోశాధికారి రామాం జినేయులు, వైస్ ప్రెసి డెంట్ ప్రసాద్, రామకృష్ణారెడ్డి, నరే ంద్ర, జాయింట్ సెక్రెటరీ బాబు, నరసప్ప, టీచర్స్ శీనా ధనుంజయ నాయుడు పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడా కారులకు అతితులు బహుమతి ప్రధానం చేశారు.

## వడ్డే ఆనంద్‌బాబు ఉన్నత పదవులను అధిరోహించాలి

**- టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ ఆధ్వర్యంలో వడ్డే ఆనంద్‌బాబు జన్మదిన వేడుకలు**



వడ్డే ఆనంద్‌బాబుకు కేక్‌ను తినిస్తున్న టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్.

పామిడి, ఆగస్టు 04 ప్రభాతవార్త
గుత్తి ఆత్మా కమిటీ మాజీ చైర్మెన్ వడ్డే ఆనంద్‌బాబు రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించాలని టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. టిడిపి నేత ఆర్.ఆర్.రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం గుత్తి ఆత్మా కమిటీ మాజీ చైర్మెన్ వడ్డే ఆనంద్‌బాబు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన ఆపార్టీ శ్రేణులు ఆయన చేత జన్మదిన కేక్‌ను కట్ చేయించారు. ఈసందర్భంగా ఆర్.ఆర్.రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యానికి అనుగుణంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాం, టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ సహకారంతో పామిడి మండ లాన్ని అభివృద్ధి చేస్తూనే ప్రజాభ్యున్నతికి పాటుపడుతున్నారని తెలిపారు. పార్టీ అభివృద్ధికి కార్యకర్తల సంక్షేమానికి గుమ్మనూరు ఈశ్వర్ నిరంతర కృషి చేస్తున్నారని తెలియజేశారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న వడ్డే ఆనంద్‌బాబు సార్వత్రిక ఎన్ని కల్లో పార్టీ విజానికి పాటు పడ్డాడని దేవుడు ఆయురా రోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా వేడుకుం టు న్నట్లు వెల్లడించారు. ఈకా ర్యక్రమంలో టిడిపి నాయ కులు పెరుమసాని రామాం జనేయులు, రాజేష్ నాయక్, శివ, వెంకటేష్, రాజు, ఓబు ళకిట్ట, జనసేన పార్టీ, బిజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ సాకారం

**- విజయోత్సవ సంబరాల్లో ఎంమ్మార్పీఎస్ నాయకులు**



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 4, ప్రభాతవార్త : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ అలుపెరగని పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ సాకారం కార్యరూపం దాల్చిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మార్పీఎస్ నాయకులు దాని అనుబంధ సంఘాలు ఓడిసి మండల కేంద్రం లో ఆదివారం విజయోత్స వ ర్యాలి నిర్వహించారు. వివిధ ప్రాంతాలు నుంచి వివిధ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల నాయకులు చేరుకుని కొండకమర్ల సర్కిల్ నుంచి బిఎస్ఎన్ఎల్ టవర్ వరకూ బాణాసంచా పేల్చు తూ, డప్పు వాయిద్యాలు చేస్తూ కోలాహలంగా భారీ ర్యాలి నిర్వహి ంచారు. అంబేద్కర్ కూడలిలలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పులువురు నాయకులు మాట్లాడు తూ...నేటితో 30 సంవత ్సరాల మాదిగల చిరకాల స్వప్నం సాకారం అయిందన్నారు. ఎమ్మార్పీ ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఎసీ ్స వర్గీకరణ సాధించేందుకు అనుని త ్యం పోరాటం చేశారన్నారు. ఆయన కృషి ఫలితమే సుప్రీం కోర్టు తీర్పు అన్నారు. దీంతో మాదిగలకు విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తగిన ప్రాధా న్యం ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.
మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మ న్న, భావన్న, యర్రదొడ్డె ప్ప, ఎఫ్‌ఏ అక్కులప్ప, కత్తి ఆనంద్, రమణ, పలక గంగన్న, శ్రీనివాసులు, రామాంజినేయులు, మహాజన జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్య క్షుడు యల్లంరాజు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొచ్చు కదిరెప్ప, ఎంఈఎఫ్ జిల్లా నరసింహు లు, ఎంవిఎఫ్ నాయకులు రామాంజి, సర్వేయర్ గంగు లప్ప, కుంట్లపల్లి నరసింహులు, మాజీ సర్పంచ్ రమణ తదిత రులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబును కలిసిన జశ్వంత్ వ్యాస్



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జశ్వంత్ వ్యాస్

అనంతపురం కల్చరల్, ఆగస్టు 4 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశ ంపా ర్టీ జాతీయ అధ్యక్షులు నారాచం ద్రబాబు నాయుడును మంగళగిరిలోని టిడిపి క్యాంపు కార్యాలయంలో అనంతపురం టిడిపి యువ నాయకులు, బిసి నాయ కులు జశ్వంత్ వ్యాస్ మర్యాద పూర్వ కంగా కలిశారు. తెలుగుదేశం పార్టీకి బిసి లు కంచుకోటగా నిలుస్తూ వస్తున్నా రని, పార్టీలో వారికి ఎప్పుడూ సముచిత స్థా నం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్ర బాబు పేర్కొన్నారు. అలాగే టిడిపిని క్షేత్ర స్థాయిలో మరింత బలోఓపేతం చేయాలని సూచించినట్లు యువ నాయకులు జశ్వంత్ మీడియాకు తెలిపారు.

## జాతీయ రహదారిపై మాజీ మంత్రి రఘువీరా అల్పాహారం



రోడ్డుపై అల్పాహారం చేస్తున్న రఘువీరారెడ్డి

అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో
సీనియర్ కాంగ్రెస్‌నేత, మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డి రోడ్డుపైనే అ ల్పాహారం చేసిన సంఘటన కనిపించింది. ఆంధ్రప్రదేశ్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్‌తో కలిసి ఆది వారం ఉదయం జివి పాళ్యం హైవే రోడ్డుపై ఉన్న ఒక చిన్న తోపుడు బండిలో ఆదివారం అల్పా హారం చేశారు. సిడబ్ల్యూ సి మెంబర్ అయినా ఒక సామాన్య వ్యక్తిగా రఘు వీరారెడ్డి రోడ్డుపైనే తోపుడు బండి వద్ద అల్పాహారం చేయడం విశేషం.

## అంగరంగవైభవంగా శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి జయంతి వేడుకలు



ప్రత్యేక అలంకరణలో శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారు

అమడగూరు, ఆగస్టు 4 ప్రభాతవార్త
అమడగూరు మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో ఆదివారం అమ్మవారి జయంతి వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఇందులో భాగంగా అర్చకులు రెడ్డివారిపల్లి గణేష్ అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అమ్మవారిని పట్టువస్త్రాలతో పాటు బెంగుళూరు నుండి తెప్పించిన వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కర్ణాటక నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు నూతన వాహనాలకు పూజలు చేయించుకున్నా రు. హాజరైన భక్తులకు పంచామృత తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అమ్మ వారి ఆశీస్సులు తమపై ఎల్లప్పుడూ వుండాలని భక్తులు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ధర్మకర్త పొట్టా పురుషోత్తంరెడ్డి, గ్రామ కమిటీ సభ్యులు దొడ్డం మూర్తి, ఇండ్లూరు లచ్చి, కృష్ణారెడ్డి, రామిరెడ్డి, భవనం భయ్యా రెడ్డి, సప్లయర్ రమేష్, మురళిస్వామి, కాంతిస్వామి, లక్ష్మణ రావు, శ్యామురావు, చంద్రనాయక్, టీ హోటల్ శేఖర్, తదిత రులు పాల్గొన్నారు.

## ఆగస్టు 6న క లెక్టరేట్ కార్యాలయం వద్ద మహాధర్నా

**- జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకుల పిలుపు**




మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 4 ప్రభాతవార్త
ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రమణయ్య కుళ్లాయిస్వామి మాట్లాడుతూ.. విద్యా రంగ సమ స్యలు పరిష్కరించాలని ప్రభుత్వ హాస్టల్‌లో సమస్యల పరిష్కారం కోసం అనంతపురం జిల్లా వ్యాప్తంగా జులై 20వ తేది నుంచి 30వ తేది వరకు హాస్టల్‌లో సందర్శన కార్యక్రమం చేసి అనంతరం ఆగస్టు 1 తేది నుంచి మూడో తేది వరకు జిల్లా వ్యాప్తంగా మూడు రోజులపాటు జీపు జాత కార్యక్ర మం విజయవంతంగా ముగిసిం దని తెలిపారు.
ఈ కార్యక్ర మంలో విద్యార్థులు పెద్ద సం ఖ్యలో హాజరై విజయవం తం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శిలు మంజునాథ్, ఉ మా మహేష్, నగర నాయకులు సమీర్ హర్ష, ఆనంద్ పవన్ నాని తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం




సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం



హాజరైన అధికారులు, ప్రజాప్రతినిధులు

యాడికి, ఆగస్టు 4 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయం సమావేశపు భవనంలో ఎంపిపి బొంబాయి ఉమాదేవి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు ఆయా శాఖ లకు సంబంధించి వారి వారి పనితీరు గురించి, ప్రభుత్వ పథకాల అమలు గురించి వివరించారు. ఈ సందర్భంగా యాడికి పట్ట ణానికి చెందిన ఎంపిటిసి రాజు తాగునీటి సమస్య గురించి, యాడికి పట్టణానికి రాకుండా ఎక్స్‌ప్రెస్ బస్సులను హైవే మీద నడపడం ప్రజలు తీవ్ర అసౌర్యానికి గురవుతున్నారని, చందన లక్షుంపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక విద్యను అభ్య సించడానికి ఆటోల్లో ప్రయాణిస్తున్నారని తూట్రాళ్లపల్లిలో సర్పంచు సంజీవ రాయుడు రైతుల సమస్యల గురించి మాట్లాడుతూ యాడికి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, తమ తమ పొలాల్లో పంట సాగులో భాగంగా విత్తనాలు విత్తారని, వానలు లేక రైతులు తీవ్రంగా నష్టపో యారని వారికి రైతు భరోసా కల్పించాలని, వితంతు, వృద్ధాప్య నూతన ఫించన్లను అందచేయాలని తది తర సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు సమస్య లను సావదానంగా విని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి హసీనాబేగం, చెన్నప్ప, ఎంపిడిఒ సావిత్రి, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, సర్పంచులు సంజీవ రాయుడు, పద్మనాభరెడ్డి, ప్రజాప్రతి నిధులు, అధికారులు, సిఐ నాగార్జు నరెడ్డి, సూపరింటెండెంట్ నాగేశ్వర్‌రెడ్డి, ఎఒ మహబూ బ్‌బాష, ఆర్ఐ ఆనంద్‌బాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయ కుమారి, వైద్యులు శ్రీరామ్ రాంప్రసాద్‌గౌడ్, షబ్బీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్యశిబిరానికి విశేషస్పందన - 133 మందికి వైద్యపరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

యాడికి, ఆగస్టు 4 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని శ్రీవివేకానంద ప్రైవేటు ఉన్నత పాఠశాలలో ఆదివారం శ్రీవిశాలాక్షి ఖాదీ శిల్ఫ్ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో కిమ్స్ సవేరా ఆసుపత్రి అనంతపురం వారిచే నిర్వహించిన ఉచిత గుండె వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని నిర్వాహకులు గుండా నారాయణస్వామి తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు డాక్టర్ రామ్‌కుమార్, మేనే జర్ ఏఎం సురేష్, ఎగ్జిక్యూటీవ్ సాంబ, ఎకో టెక్నీషియన్ నాగరాజు, కో ఆర్డినేటర్ సంధ్యా, నర్స్ పూజిత, ఈసిటి టెక్నీషియన్ జ్యోతి ఆధ్వర్య ంలో వైద్యపరీక్షలు నిర్వహించారు. దాదాపు 133 మందికి వైద్య సిబ్బంది బిపి, షుగర్, ఈసిజి, 2డిఎకో, తదితర పరీక్షలు నిర్వహించి అనంతరం వారికి సూచనలు, సలహాలు అందించారు. వీరిలో గుండె సమస్య తో బాధ పడు తున్న 7 మందిని అనంతపురం సవేరా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స లు చేయిస్తామని వైద్యులు తెలిపారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించిన విశాలాక్షి గ్రూప్స్ అధ్యక్షులు గుండా నారాయణస్వామిని మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీవివే కానంద పాఠశాల కరస్పాండెంట్ ప్రతాప్‌రెడ్డి, గుండా ఓబులేసు, నీలకంఠ, రజాక్, జగదీష్, శ్రీనివాసులు, దత్తాత్రేయ, మురళి, సురేష్, గుండా లక్ష్మినారాయణ, భరత్, రాంబాబు, రామముని, అమర్నాథ్, తదితరులు పాల్గొన్నారు.